# చెత్త కుప్పలో పసికందు..!!

## కసాయి తల్లి కన్న బిడ్డనే చెత్త కుప్పలో పడేసింది.





సోమందేపల్లి ఫిబ్రవరి 28 సీమ వార్త

మండల కేంద్రంలోని నడింపల్లి గ్రామంలో శనివారం ఉదయం చెత్తకుప్పలో పసికందు లభ్యమైంది. కన్న ప్రేమ కరువైందో లేక కనికరం చచ్చిందో కానీ పసికందు పురిటిలోనే అనాధగా మారింది. నవ మాసాలు మోసి రక్తాన్ని పాలుగా మార్చి ఇచ్చే అమ్మ ఆ శిశువును చెత్తకుప్పలో పడేసింది. సమాజంలో మానవత్వం కరువైంది. ఆ చిన్నారి ఏడుపు విని గ్రామస్తులు వెళ్లి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఆ పసికందును చికిత్స కొరకై హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు శిశువును మగ బిడ్డగా గుర్తించారు. బాలునికి ఐసీయూలో వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం బాబు ఆరోగ్యంగానే ఉన్నాడని అయితే చలి ప్రభావం మరియు ఇన్ఫెక్షన్ ముప్పు నుంచి పూర్తిస్థాయిలో కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని వైద్యులు తెలిపారు. పసికందును రక్షించిన గ్రామస్తులను పలువురు అభినందిస్తున్నారు.


సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 ఆదివారం 1 మార్చి 2026


# ఫ్రీ పవర్... ఏప్రిల్ ఫూలేనా..??

ఏప్రిల్ 1 హామీ నెరవేరైనా... నేత కార్మికులకు ఉచిత కరెంటు హామీ నెరవేరేనా.

చంద్రన్నా..నాకిచ్చిన హామీ ఏమైంది ..?.

మీరు సింహాసనం అధిరోహించి రెండేళ్లు అవుతోంది.

శ్రమకు తగ్గ ఫలితం లేదు...తక్షణ ఉపశమన చర్యలు చేపట్టండి.

ఉచిత విద్యుత్ హామీ అమలు చేయండి.

రెట్టింపైన ముడిసరుకు పై సబ్సిడీ ఇవ్వండి.


ఏప్రిల్ 1 న హామీ అమలు అవుతుందా.

కార్మికులు ఏప్రిల్ ఫూల్ కానున్నారా.

కార్మికుల ఆత్మహత్యలు నివారించండి.

ముఖ్యమంత్రికి నేతన్నల వినతి







( అనంతపురం డెస్క్ -- సీమవార్థ):

“ అయ్యా... ముఖ్యమంత్రి వర్యా.. ఇంతకాలంగా మీరున్నారనే నమ్మకం తో ఎన్నో కష్టాలు ఎదుర్కొని మొండిగా బ్రతికాము. ఎన్నికల మానిఫ్యాస్టో లో మా చేనేత లకు మీరిచ్చిన హామీలు..మీరు మరిచారని భావించలేము..దయతో మా విజ్ఞప్తిని మన్నించండి..సమస్యలు పరిష్కరించండి..మా బతుకులు బాగుచేయండి..ఇచ్చిన హామీ మేరకు హామీలు అమలుచేస్తారని ఆశాభావంతో ఉన్నాము..కాగా అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో మా సంక్షేమానికి చిల్లీ గవ్వ కేటాయించలేదు.. ఇప్పటికి మీపై మాకున్న నమ్మకాన్ని చంపుకోలేదు..పెద్ద మనసుతో మా గోడు విని న్యాయం చేయండి.” ఇది నేతన్నల అవేదన..ముఖ్యమంత్రికి వారి గోడు ఇలా తెలుసుకుంటున్నారు. ఇందుకు సంబంధించి ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగం అనంతరం అతిపెద్ద పరిశ్రమ చేనేత పరిశ్రమ..లక్షలాది మంది కార్మికులు ఉపాధికోసం చేనేతను ఎంచుకున్నారు. - మిగతా3లో



# బీసీల ద్రోహి జగన్..!!

....త్వరలో రూ.40 కోట్లతో పరిగిలో రోడ్ల అభివృద్ధి పనులు.

.....రూ.1.80 కోట్లతో బీసీ విద్యార్థుల వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన.

....అభివృద్ధిపై వైసిపి నాయకులు మంత్రి సవాల్.

పరిగి ఫిబ్రవరి 28 సీమ వార్త.



బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాట తప్పిన జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహిగా నిలిచారని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత ఒ జౌళి మంత్రి సవిత తీవ్రంగా విమర్శించారు. పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలంలోని కోడిగినహళ్లి వద్ద రూ.1 కోటి 80 లక్షల నిధులతో నిర్మించనున్న బీసీ విద్యార్థుల వసతి గృహానికి ఆర్డీవో ఆనందరావు, జిల్లా బీసీ అధికారులతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమపాళ్లలో కొనసాగుతున్నాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం వారిని కేవలం - మిగతా3లో

# పండు ముసలల్లకు పండుగే పండుగ..!!

....సామాజిక భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

....కూటమి వచ్చిన ఈ 20 మాసాల్లోనే 57వేల కోట్లను పేదల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుకు నిధులు ఖర్చు చేశాం

....ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే తరహాలోనే ప్రతి నెల 1న పేదలకు పెన్షన్లు

....సెలవు ఉంటే ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం లో అవ్వ ,తాతలకు పెన్షన్లు

.....వైసిపి ప్రభుత్వ హయాంలో ఏనాడైనా ఒక్కరోజు ముందుగా పెన్షన్ ఇచ్చిన చరిత్ర ఉందా?

.....పుట్టపర్తి మున్సిపాలిటీలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.



పుట్టపర్తి ఫిబ్రవరి 28 సీమ వార్త.

పేదల సామాజిక భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పేదలకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది అందులో భాగంగా విజయవాడలో శాసనసభ సమావేశాల్లోను, క్రీడల్లోనూ విరామం లేకుండా పాల్గొని విజయవాడ నుంచి రోడ్డు మార్గాన అనంతపురం కు వాహనంలో - మిగతా3లో

# సవితమ్మ చేతులతో... నారసింహానికి పట్టు వస్త్రాలు..!!

..వైభవంగా కదిరి నరసింహుని కల్యాణోత్సవం.

.....పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి సవిత, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్లి





కదిరి ఫిబ్రవరి 28 సీమ వార్త.

కదిరిలో వెలసిన శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన కల్యాణోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.ఈ వేడుకలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత , జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ , ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్ , పరిటాల సునీత , ఎం.ఎస్. రాజు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు జిల్లా యంత్రాంగం తరపున మంత్రి సవిత , కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. భక్తులకు తాగునీరు, క్యూలైన్లు, భద్రత విషయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా లిపండాలని స్వామివారిని ప్రార్థించినట్లు కలెక్టర్ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి.ఎస్. శర్మ, మున్సిపల్ కమిషనర్, ఈఓ, తహశీల్దార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు,

# క్రీస్తు జ్యోతి పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్

**సోమందేపల్లి ఫిబ్రవరి 28 సీమ వార్త :** మండల కేంద్రంలో శనివారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం సందర్భంగా క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ అంజనేయులు నాయక్ విచ్చేసి రిబ్బన్ కట్ చేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు దాదాపుగా 520 మోడల్ ప్రాజెక్ట్ లను పెదర్శన లో పెట్టారు. పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులకు, ఇతర పాఠశాల విద్యార్థులకు, మీడియా వారికి ఆ ప్రాజెక్ట్ ల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ప్రసాద్, అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండి మన భారత దేశం గురించి వివరించాలని, సైన్స్ గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక కళా నైపుణ్యం దాగి ఉంటుందని, దానిని బయటకు తీసి వారి ప్రతిభను ప్రపంచానికి చూపించడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లల చదువుల పై దృష్టి పెట్టి, వారిలో ఏ ప్రతిభ



ఉందో వారు దేని మీద ఆసక్తిగా ఉన్నారో గ్రహించాలని తెలిపారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ నిర్వహణలో విద్యార్థులు తమ ప్రాజెక్ట్ గురించి చూపరులకు వివరించడంతో వారిలోని భయం పోతాయన్నారు. ఈ ప్రాజెక్టుల్లో ప్రత్యేక ఆకర్షణగా 7 వ తరగతి చదువుతున్న శ్రీ పూజిత తయారుచేసిన వెన్నెముక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన బాల బాలికలు



మరియు విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున, సరస్వతి విద్యా మందిరం పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అలివేలమ్మ, బాలాజీ నాయక్, పాఠశాల హెచ్ ఎం హరినాథ్, సైన్స్ ఉపాధ్యాయులు రఘునాథ్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం.
# ఆకట్టుకున్న సైన్స్ నమూనా ఆకృతులు

- సైన్స్ నమూనా తయారీలో ప్రతిభ
- విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**గాండ్లపెంట, ఫిబ్రవరి 28 సీమవార్త:** విద్యార్థుల్లో దాగి ఉన్న తన మేధాశక్తి సైన్స్ దినోత్సవ వేదికగా బయటపడింది. కాలుష్యాన్ని నివారించే విభిన్న ఆకృతులు, పచ్చదనం పరిశుభ్రత, రోబో, సైన్స్ సబ్జెక్టులోని విభిన్న నమూనాలు తదితర ప్రాజెక్టులను విద్యార్థులు ఎంతో చక్కగా తన మేధాశక్తిని ఉపయోగించి తయారు చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమాన్ని మండలంలోని కటారు పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కేంద్రాన్ని ఎంఈఓ కృష్ణ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సరళ ఆధ్వర్యంలో ఇక్కడి కాంప్లెక్స్ పరిధిలోని దాదాపు 25 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. తన చిట్టి చేతులతో విభిన్న రూపాల్లో చక్కగా తయారుచేసిన ఆకృతులను ఎంఈఓ కృష్ణ నాయక్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, ఎంఈఓ 2 శ్రీనివాసులు, ఇతర బోధనా సిబ్బంది పరిశీలించారు. అనంతరం సైన్స్ నమూనాల ప్రాజెక్టుల తయారీలో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఎంపీపీ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సైన్స్ దినోత్సవంలో మండలంలోని నీరుకుంట్లపల్లి, తుమ్మల



సైన్స్ విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ కృష్ణ నాయక్



. విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి

బైలు, గొద్దు వెలుగల, కోటపల్లి, కటారుపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాల, కస్తూరిబా గురుకుల పాఠశాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం విద్యాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా పాఠశాలలు వివిధ రూపాల్లో అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. కావున విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న చక్కటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఇక్కడి పాఠశాలలో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు కోసం సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి రూ. 30 వేలు విరాళం అందజేశారు. అదేవిధంగా విశ్వ వేమన కొండ ఆలయ



పూజారి రామకృష్ణారెడ్డి విద్యార్థిని విద్యార్థులకు తనవంతుగా బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో పద్మనాభరెడ్డి, హెచ్ ఎం సురేష్ బాబు, సైన్స్ బోధనా సిబ్బంది విశ్వనాథ రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి, రూప కళ, షంషేర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనాగమ్మ మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన ఆర్ ఎస్ ఎం



**అమరాపురం ఫిబ్రవరి 28 సీమవార్త:** మండల కేంద్రంలో శ్రీ శనీశ్వర స్వామి దేవాలయ సమీపంలో శ్రీ వీరనాగమ్మ మిల్క్ పార్లర్ ను శనివారం ఆరోక్య మిల్క్ మరియు హాట్ సన్ పెరుగు కంపెనీ రివిజనల్ సేల్స్ మేనేజర్ వి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమరాపురం శ్రీ వీరనాగమ్మ మిల్క్ పార్లర్ నిర్వాహకులు శ్యాంసుందర్, అన్నపూర్ణమ్మ ల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి అనంతరం విశేష పూజలు నిర్వహించి కంపెనీ అధికారులు మిల్క్ ఫార్మర్ ను ప్రారంభించారు. అమలాపురం మండల ప్రజలకు ఆరోగ్యకరమైన మరియు నాణ్యత కలిగిన పాలు మరియు పెరుగును అందించాలనే ఉద్దేశంతో మిల్క్ డైరీ ని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఎం హరీష్, ఎస్ డి ఈ సంగయ్య, ఏడిఎం ఈరన్న, ఏ డి ఈ నటరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో మద్దనకుంట మహిళా సంఘం నాగమణి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పేదల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం - ఇంచార్జ్ చమర్తి

**టి సుండుపల్లి ఫిబ్రవరి 28 సీమ వార్త:** పేదల ముఖంలో నవ్వు చూడాలని,వారి ఆర్థిక ఇబ్బందులను ,గట్టెక్కించాలనే ఉద్దేశంతోనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం సుండుపల్లె మండలం నందు పర్యటిస్తూ రాయవరం గ్రామపంచాయతీ, కుడుమెల్లపల్లె గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లు పెంచినట్లు,ఆ మొత్తాన్ని వారికి సకాలంలో





అందించి ముఖ్యమంత్రి తన మాట నిలబెట్టుకున్నారని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని చమర్తి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరాపురంమండలం నుండి వక్కలిగ సంఘం డైరెక్టర్లు ఎంపిక

**అమరాపురం ఫిబ్రవరి 28 సీమవార్త:** మడకశిర నియోజకవర్గం వక్కలిగసంఘం అధ్యక్షుని ఎంపిక కోసం నూతన కార్యవర్గాన్ని ప్రతి మండలం నుండి ఆరు మంది డైరెక్టర్లను ఎంపిక చేసుకోవడానికి పిలుపునివ్వడం విధితమే. అందులో భాగంగా సాయి విద్యానికేతన్ పాఠశాల ఆవరణం యందు అమరాపురం మండల వక్కలిగ సోదరుల ప్రత్యేక సమావేశం శనివారం జరిగింది. ప్రతి గ్రామపంచాయతీ నుండి పాల్గొన్న వక్కలిగనాయకుల అభిప్రాయాల కోసం సమావేశం శనివారం నిర్వహించారు. అమరాపురం మండలం నుండి మడకశిర వక్కలిగ సంఘం డైరెక్టర్లుగా హలుకూరు కాంతరాజు, విరపసముద్రం గణేష్, అమరాపురం పీఎం చంద్రశేఖర్, గౌడనకుంట విశ్వేశ్వర , కనకనపల్లి



కెంచప్ప,కెంకెర తిప్పేస్వామి, లను ప్రతి పంచాయతీ నుండి విచ్చేసిన వక్కలిగ సంఘం ప్రముఖుల అభిప్రాయాల మేరకు ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నట్లు వక్కలిగసంఘం సభ్యులు తెలిపారు.

## వివాహ వార్షికోత్సవం నాడు.. .పది విద్యార్థులకు అల్పాహారం.

... బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ దంపతుల పేరిట సేవా కార్యక్రమాలు.

**గోరంట్ల ఫిబ్రవరి 28 సిమ వార్త :** మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వందరోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు





సాధించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జిఎం. శేఖర్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, ఆయన సోదరుడు జిఎంఎస్ గ్యాలరీ అధినేత, చిత్ర నిర్మాత, సమాజ సేవకుడు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు. జిఎం. సురేష్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అల్పాహారం అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## కరెంటు కష్టం తీర్చి... ప్రజల గొంతు తడిపిన తెలుగు తమ్ముళ్లు.

.... సొంత సొమ్ముతో బోరు రిపేరు చేసిన టిడిపి నేత కుమార్.

**గోరంట్ల ఫిబ్రవరి 28 సీమ వార్త :** మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని రాగి మేకల పల్లి గ్రామంలో కొంతకాలంగా పంచాయతీ బోరుబావికి ఏర్పాటుచేసిన స్టార్టర్ కాలిపోవడంతో ఆ పరిధిలోని ప్రజలకు తాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న సమాచారాన్ని స్థానిక పంచాయతీ పరిధిలోని రెడ్డి చెరువు కట్ట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ





నాయకులు బావయ్య కుమారుడు కుమార్ దృష్టికి ఆ గ్రామవాసులు తీసుకొచ్చినట్లు తెలిపారు. దీంతో ఈ సంఘటనపై స్పందించిన టిడిపి నేత కుమార్ తన సొంత ఖర్చులతో పంచాయతీ బోరు మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించడంతో స్థానిక ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్, సూరి, విజయ్, మురళి, శివ,రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల బతుకులకు పెన్షన్స్ జీవం పోస్తోంది.

.... పెన్షన్లు పంపిణీ చేసిన... మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, ఎంపీడీవో కమల భాయ్.

**గోరంట్ల ఫిబ్రవరి 28 సీమ వార్త.:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మంజూరు చేస్తున్న పెన్షన్ల పథకం ఆ పేద ప్రజల కు వరం లా మారి జీవం పోస్తోందని గోరంట్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్ అభిప్రాయపడ్డారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో



భాగంగా శనివారం మండల ఎంపీడీవో కమలాబాయితో కలసి ఆయన గౌని వారి పల్లి గ్రామంలో పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ప్రతినెల ఒకటవ తారీఖున కోడి కూత సమయమునుంచే పింఛన్ల పంపిణీ చేపడుతున్న రాష్ట్రం మనది ఒకటేనని, ఒకటవ తారీకు ఆదివారం వస్తే ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందని తిరుపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పెద్ద బలిజపల్లిలో ముందస్తు పెన్షన్ పంపిణీ లో చప్పిడి సోదరులు

**టి సుండుపల్లి ఫిబ్రవరి 28 సీమ వార్త:** మండల పరిధిలోని పెద్ద బలిజపల్లి గ్రామంలో ముందస్తు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు లబ్ధిదారులకు





పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సుబ్బరామయ్య, యూనియన్ భాష, ఎక్స్ ఎంపీటీసీ రామయ్య,ఎక్స్ ఎంపీటీసీ రామచంద్ర, సిద్దయ్య, బూత్ కన్వీనర్ బూశెట్టి రామ, చంద్రశేఖర్ రాజు, సదాశివరాజు, రెడ్డి చర్ల సిద్దయ్య, ఋషి, సాంబారు వెంకటయ్య, డీలర్ నాగరాజా, నంద్యాల శివప్రసాద్, ఎయిర్టెల్ మధు, ప్రతాప్ రెడ్డి, భూశెట్టి శివ, గురవయ్య, రవీంద్ర, చెన్నంశెట్టి నాగేష్, పెయింట్ షాప్ రమణ, పోకల సిద్దయ్య, జనసేన నాయకులు రామ శ్రీనివాసులు, రెడ్డి రాణి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆడ దూడలుపుట్టే ఎద సూదులు వేయించుకోండి....

- డాక్టర్ హరినాథ్ రెడ్డి...

**తనకల్లు ఫిబ్రవరి 28 సీమ వార్త న్యూస్...:** తనకల్లు మండల పరిధిలోని మల్లి రెడ్డిపల్లి పంచాయతీలోని పెద్దపల్లి గ్రామంలో హైదర్ వలీ అనే రైతు 9 నెలల కింద ఆడ దూడ మాత్రమే పుట్టే ఎదసూది





వేయించడం జరిగింది. నిన్నటి రోజు(27.02.2026)తన ఆవు ఆడ దూడకు జన్మనిచ్చిందని సంతోషాన్ని వెలిబుచ్చాడు. పశు వైద్యాధికారి డాక్టర్ హరినాథ్ రెడ్డి రైతులను ఉద్దేశించి ఈ పథకం లో భాగంగా ప్రతి యద సూది విలువ 1850 రూపాయలు అయినప్పటికిని రైతుకు ఉచితంగా వేయడం జరుగుతూ ఉంది ఈ పథకంలో భాగంగా ఇప్పటికే తనకల్లు మండలంలో 600 ఎదసూదులు సుమారు 400 పశువులకు వేయించడం జరిగింది.కావున మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన జిల్లా రైతులకు ఇచ్చినటువంటి ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా తెలియజేశారు

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 28 (సీమవార్త):**

ధర్మవరం పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన చంద్రశేఖర్(42), తండ్రి లేట్ నాగరాజు అను వ్యక్తి అప్పుల బాధ తాళలేక ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. బాధితునికి ఒక కొడుకు, ఒక కూతురు,భార్య పేరు శశికళ వున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది.



## సజావుగా జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమం.




- మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య.

**ధర్మవరం ఫిబ్రవరి 28, సీమ వార్త:** అర్హులైన పెన్షన్ దారులందరికీ కూడా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మొత్తం 95 శాతము పంపిణీ చేయడం జరిగిందని., మిగిలిన వాటిని సోమవారం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఓ విజయభాస్కర్, సచివాలయ ఇంచార్జ్ అశ్వత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హలుకూరు ఉన్నత పాఠశాలలో సైన్స్ డే వేడుకలు

**అమరాపురం ఫిబ్రవరి 28 సీమవార్త:** మండల పరిధిలోని హలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశానికి సామాన్య శాస్త్రం యొక్క ప్రాధాన్యతను ఈ సందర్భంగా ప్రధాన



ఉపాధ్యాయుడు వివరించారు. సైన్స్ కు అత్యధిక ప్రాధాన్యత నిచ్చిన సర్ సివి రామన్ గురించి ఆయన వివరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చేపట్టిన వివిధ సైన్స్ ప్రదర్శనలను ఉపాధ్యాయ బృందం పరిశీలించారు. నేటి బాలలే రేపటి భారత పౌరులుగా దేశానికి సైన్స్ యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవడంతోపాటు దేశానికి దిక్కు సూచి విద్యార్థులేనని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎం మల్లికార్జున స్వామి, సైన్స్ టీచర్లు కవిత ఉపేంద్ర, తెలుగు టీచర్ పాండురంగప్ప, సోషల్ టీచర్ షబానా, గణితం టీచర్ పుష్పలత. ఇందులో ఎనిమిదవ తరగతి చదువుతున్న దర్శన్ హైడ్రాలిక్ క్రేన్ వితౌట్ బ్యాటరీ ద్వారా ప్రదర్శన చూపించారు. అనంతరం పిల్లలు తమ ప్రదర్శనలను చూపించారు. అమరాపురం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కూడా జాతీయ సైన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**మడకశిర ఫిబ్రవరి 28 సీమ వార్త:** పట్టణంలోని పెనుగొండ రోడ్డు నందు గల ప్రాథమికోన్నత పాఠశాల లో శనివారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి జరుపుకోవడం జరిగింది .ఈ సందర్భంగా ముందుగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించడం జరిగింది ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది . విద్యార్థులు సైన్స్ పై ఆసక్తిని అభిరుచిని పెంచుకోవాలని భవిష్యత్తులో మీరు కూడా మంచి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను చేసి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్య మనిషిని ఉన్నత శిఖరాలకు చేర్చే శక్తి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 28 (సీమవార్త);** పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యా, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. విద్యార్థుల విద్యాభివృద్ధికి జ్ఞానదేవి సరస్వతి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి, పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి హరీష్ బాబు మాట్లాడుతూ విద్య మనిషి జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే శక్తి అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, విలువలతో చదువులో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతాభావం పెంపొందించుకోవడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే,



ఆయన స్వయంగా గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సంస్కృతి సేవా సమితి ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువత అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. ఈ క్రమంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే సుమారు 2,000 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్నారని, అందులో భాగంగా ధర్మవరం పట్టణంలో 1,000 సైకిళ్లు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2,087 మంది పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫీజును మంత్రి స్వయంగా భరించినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ శారదమ్మ, ప్రైమరీ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్మన్, బీజేపీ నాయకులు అశ్వత్ నారాయణ, బిల్లే శ్రీనివాసులు, కుంచెపు నారప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు , పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి విద్యా మందిరం వార్షికోత్సవ వేడుకలు

**అమరాపురం ఫిబ్రవరి 28 సీమవార్త:** మండల కేంద్రంలోని వాసవి విద్యా మందిరంలో శనివారం సాయంత్రం పాఠశాల వార్షికోత్స వేడుకలను పాఠశాల యాజమాన్య నిర్వాహకులు కే గోవిందరాజు, కొప్పరం విజయ్ కుమార్, డి రాఘవేంద్ర గుప్తాలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వార్షికోత్స వేడుకలను ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కొప్పరం విజయ్ కుమార్, గోవిందరాజు, రాఘవేంద్ర గుప్తా లు వివిధ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి వారిని సత్కరించారు. పాఠశాల ప్రారంభం నుండి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో పాఠశాలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం వివిధ సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థులు చక్కని నృత్య ప్రదర్శన చేసి విద్యార్థుల తల్లిదండ్రులను ఆనంద పరవశం చేశారు. విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు పాఠశాల ప్రాంగణంలో భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరలింగప్ప, హనుమంతరాయుడు, మారుతీరావు, గంగాధర్ ,మరియు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్డీఏ పార్టీ కార్యాలయం చొరవతో తుంపర్తి కాలనీలో మంచినీటి సమస్యకు తక్షణ పరిష్కారం

- ప్రజా ఫిర్యాదుపై తక్షణ స్పందన కాలిపోయిన మోటార్ వైర్లు మరమ్మత్తులను పరిశీలించిన హరీష్ బాబు.

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 28 (సీమవార్త):** ధర్మవరం పట్టణం తుంపర్తి కాలనీలో నీటి మోటార్ వైర్లు కాలిపోవడంతో గత 20 రోజులుగా తీవ్ర మంచినీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్



యాదవ్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను వెంటనే పరిగణనలోకి తీసుకొని, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు శనివారం స్వయంగా తుంపర్తి కాలనీకి వెళ్లి అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత ఈఓఆర్డి మరియు పంచాయతీ సెక్రటరీలతో మాట్లాడిన ఆయన, సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం వేగంగా స్పందించాలని ఆయన కోరారు. ఈ మేరకు అధికారులు వెంటనే స్పందించి కాలిపోయిన నీటి మోటార్ వైర్లను తక్షణమే మరమ్మత్తు చేయించారు. దీంతో కాలనీ ప్రజలకు మంచినీటి సరఫరా పునరుద్ధరించబడింది. ప్రజల ప్రాథమిక అవసరాల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని, సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని హరీష్ బాబు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో మంత్రి కార్యాలయం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటుందని పేర్కొన్నారు. సమస్యను వేగంగా పరిష్కరించినందుకు కాలనీ ప్రజలు ఎన్డీఏ పార్టీ మరియు మంత్రి కార్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ తక్షణ స్పందనతో తమ ఇబ్బందులు తొలగినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## రామాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు

**టి సుండుపల్లె ఫిబ్రవరి 28 సీమ వార్త:** ఆలయాల నిర్మాణంతోనే,ఆధ్యాత్మిక, భక్తి భావం పెరుగుతుందని,దైవచింతన మనిషిని సన్మార్గంలో నడిపిస్తుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. మండలం,లోని శనివారం రాయవరం గ్రామం,కుడుముల్ల పల్లె నూతన రామాలయ ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి





ముఖ్యఅతిథిగా చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రామాలయం అభివృద్ధికి కృషి చేస్తానని,గ్రామస్తులందరూ భవ్యమైన రామాలయం నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అంతకుముందు భూమి పూజ చేసిన అనంతరం రామాలయంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కూటమి నాయకులు

**అమరాపురం ఫిబ్రవరి 28 సీమవార్త:** మండలంలోని కూటమి నాయకులు మరియు కార్యకర్తలు టీటీడీ బోర్డు సభ్యులు సత్య సాయి టీడీపీ అధ్యక్షులు మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ



ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిల ఆదేశాలమేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నాయకులు పాల్గొని తమ చేతుల వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పంపిణీ చేశారు .అమరాపురం నందు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కేఎన్ఎమ్ నరసింహమూర్తి టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, దాదా పీర్ తదితరులు పాల్గొన్నారే. దేవగానపల్లి యందు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, యూనిట్ ఇన్చార్జి టైలర్ రామాంజనేయులు, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతరాయ, మాజీ ఎంపీటీసీ లింగరాజు తదితరులు పాల్గొని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. వలస పంచాయతీ యందు సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ మాజీ కన్వీనర్ శివరుద్రప్ప తదితరులు పాల్గొన్నారు .అదేవిధంగా కనకనపల్లి గ్రామం నందు మండల క్లస్టర్ కో కన్వీనర్ టిడిపి యువ నాయకుడు మంజు తారక్ పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. అదేవిధంగాఆలదపల్లిలో జడ్పీటిసి పి ఆర్ నరసింహమూర్తి. మాజీ సర్పంచ్ పాండురంగప్ప, పంచాయతీ కన్వీనర్ ఎంజారప్ప తదితరులు పాల్గొన్నారు. అగ్రహారం నందు టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ సర్పంచ్ ధనుంజయ, వద్దనకుంటలో పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, కేశవరంలో జనసేన నాయకుడు శివకుమార్ తదితరులు పాల్గొని పింఛన్ల పంపిణీ చేశారు.

## ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం వేడుకలు:



**మడకశిర ఫిబ్రవరి 28 సీమ వార్త:** మండల పరిధిలోని ఎంపియుపి టి.డి.పల్లి నందు ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న ఆధ్వర్యంలో భారత విజ్ఞాన గని సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. భూతన్న మాట్లాడుతూ భారత దేశ వైజ్ఞానిక శాస్త్ర రంగంలో ఎవ్వరూ చేయలేని పరిశోధనలను అత్యంత చౌకగా, సునాయసంగా చేసి ప్రపంచ వినువీధుల్లో భారతదేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ధ్రువతార. వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను అత్యంత శక్తివంతమైన దేశంగా, అబ్బురపరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికగా నిలిపి ,తన "రామన్ ఎఫెక్ట్" ద్వారా భౌతిక శాస్త్రంలో తొలి నోబుల్ అవార్డు అందుకొంటూ, ప్రతిష్టాత్మకమైన భారతరత్న పొంది, వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా నిలిచిన కాంతి పుంజం సివి రామన్.ఆయన మాటల్లోనే చెప్పాలంటే "కష్టపడి పని చేయండి, ఆలోచించండి, కొత్తవి కనుగొనండి" అన్న సి.వి.రామన్ సందేశం నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఎస్ హెచ్ఎం సూర్య ప్రకాష్, సిపి.రవీంద్ర గవ్వల రామకృష్ణ, కె.రఘునాథ్ రావు,పరమేశ్వర్,ముబీనా,చైతన్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెదేపా ఎన్నారై ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**టి సుండుపల్లి ఫిబ్రవరి 28 సీమ వార్త:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఎన్నారై తెదేపా ఆధ్వర్యంలో కుదరవల్లి సుధాకర్ రావు, పఠాన్ ఖాదర్ ఖాన్ ఈశ్వర్ నాయుడు,కంచన రెడ్డి శేఖర్‌లు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఫర్వానియా ప్రాంతంలోని ఉమేరియా పార్క్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గల్ఫ్ లోని ప్రవాస భారతీయులు పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుదరవల్లి సుధాకర రావు (ఎన్నారై టిడిపి గల్ఫ్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్), మద్దిన ఈశ్వర్ నాయుడు (ఎన్నారై టిడిపి కువైట్ అధ్యక్షుడు), కంచన రెడ్డి శేఖర్ (సుగవాసి యువసేన అధ్యక్షుడు), పఠాన్ ఖాదర్ ఖాన్, మాలేపాటి సురేష్ నాయుడు, కొల్లి ఆంజనేయులు, ఖాదరున్, వేణు రాజు, బిళ్ళా రమేష్ యాదవ్,గాజులపల్లి సుబ్బారెడ్డి, తిరుపతి రాజు,జిలాని బాషా, సుబ్రహ్మణ్యం,శ్రీహరి నాయుడు, మహేష్ కోడూరి, చిన్నా రాజు,వేణు (డాన్స్ మాస్టర్), బిళ్ళా గాయత్రి పాల్గొన్నారు. అలాగే గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ కంచన శ్రీకాంత్, కువైట్ కన్వీనర్ ఆంజన కుమార్ పగడాల, కో-కన్వీనర్లు జగిలి ఓబులేష్, ఆలి షేక్,ఇమ్మిడిసెట్టి సూర్యనారాయణ ,కల్యాణి, ప్రేం రాయల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హరీష్ బాబు





**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 28 (సీమవార్త):** రాష్ట్రంలో ఒక రోజు ముందుగానే నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలోని 8వ వార్డు కేశవనగర్‌లో ఆదివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేశారు. మొదటగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ధర్మవరం పట్టణం 8వ వార్డు కేశవనగర్‌కు చెందిన 13 ఏళ్ల కిడ్నీ వ్యాధిగ్రస్తుడు ఉదయ్ కుమార్‌కు మంజూరైన ₹10,000 పెన్షన్‌ను హరీష్ బాబు స్వయంగా అందజేశారు. తీవ్రమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పరిస్థితిని తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి పెన్షన్ మంజూరు చేయించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. చిన్నారి వైద్య చికిత్సకు ఆర్థికంగా ఉపశమనం కలిగించే ఈ సహాయం కుటుంబానికి ఎంతో ధైర్యం ఇచ్చిందని బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. మంత్రి గారి మానవత్వం, సున్నితమైన స్పందనకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేశవనగర్ ప్రాంతంలోని ఇతర ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన పరిస్థితులు గురించి హరీష్ బాబు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి జరుగుతోందని ఆయన తెలిపారు. సెలవు దినం కారణంగా ముందస్తు పంపిణీ మార్చి 1వ తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేపట్టినట్లు హరీష్ బాబు వెల్లడించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ గోపి, ఎన్డీఏ కూటమి నాయకులు జూటూరు వెంకటేష్, చెన్నం శెట్టి రమేష్, నరేష్, మణికుమార్, లక్ష్మీనారాయణ అశ్వత్ నారాయణ అనిల్ కుమార్, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానస్పద మృతి.



**పుట్టపర్తి ఫిబ్రవరి 28 సీమ వార్త:** పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో చంద్రకళ 22 వివాహిత మహిళ శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈమె మృతి అనుమానస్పదంగా ఉందని మృతురాలి బంధువులు ఆరోపించారు. మృతురాలి బంధువులు పుట్టపర్తి రూరల్ పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు పెడపల్లి గ్రామంలో ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న జగదీష్ కు గత నాలుగు సంవత్సరాల క్రితం తమ కుమార్తె చంద్రకళ ను ఇచ్చి వివాహం చేశామని, వారికి ఇరువురు పిల్లలని కుమార్త ఐదు సంవత్సరాలు, కుమారుడు రెండు సంవత్సరాలు ఉన్నాయని శనివారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తమకు ఫోన్ ద్వారా సమాచారం రావడంతో పెడపల్లి గ్రామానికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందిందని మృతురాలు కుటుంబీకులు వాపోయారు. గత ఆరు సంవత్సరాల క్రితం జగదీష్ మొదటి భార్య ఉమాదేవి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని, ఇదేవిధంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఆమె మృతికి కూడా బర్త కారణమని, మా కుమార్తె చావుకి కూడా ఇతనే కారణమై ఉంటాడని వారు బోరున విలపించారు. ఇదే విషయాన్ని పుట్టపర్తి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశామని ఈ మృతిని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని, ఇది వాస్తవంగా హత్య నని వారు ఆవేదం వ్యక్తం చేశారు. మృతి చెందిన విషయం గ్రామమంతా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో మృతురాలి ఇంటి వద్దకు మహిళలు ,వారి బంధువులు చేరుకుని, మృతురాలి భర్త జగదీష్ ను చితకబాదారు. వారి బారి నుండి పుట్టపర్తి పోలీసులు రక్షించడానికి కష్టతరమైంది. అనంతరం మృతురాలు భర్త ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. జగదీష్ తరచూ మద్యం సేవించి తన కుమార్తెను వేధించేవాడని ఇదే తరుణంలో శుక్రవారం రాత్రి గొడవపడ్డారని ఇదే విషయాన్ని స్థానికులు మాకు సమాచారం ఇచ్చారని మృతురాలు బంధువులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తమై పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు పుట్టపర్తి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలు తనే ఆత్మహత్య, చేసుకుందా లేక హత్య గావించబడిందా అనేది పోలీసులు తేల్చాల్సి ఉంది.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ ఎమ్మెల్సీ సోదరుడు



**మడకశిర ఫిబ్రవరి 28 సీమ వార్త** :పట్టణంలోని ఆదిరెడ్డి పాలెం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇంటి వెనుక భాగంలో నిర్మించిన ఓ గృహప్రవేశ కార్యక్రమానికి స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సోదరుడు గుండుమల జయప్ప హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో అని ఈ సందర్భంగా ఇంటి నిర్మాణం చేపట్టిన సీనియర్ జర్నలిస్ట్ హెచ్ గోవిందప్ప కుటుంబ సభ్యులు భవ్య మంజునాథ్ తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుర్రపు కొండ మాజీ డీలర్ డి రంగప్ప, సీనియర్ జర్నలిస్ట్ హెచ్ గోవిందప్ప, ఇంజనీర్లు డి మంజునాథ్, డి రాజన్న, డి రంగనాథ్, బి హరికృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సైన్స్ లేని జీవితం ఊహించలేనిది

ఎంఈఓలు: రమణ,సురేష్



**ఓబులదేవరచెరువు (మార్చ్1)సీమ వార్త:** ప్రస్తుత కాలంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేనిదని సైన్స్ కు అంతటి ప్రాముఖ్యత కలిగి ఉందని ఎంఈఓ లు సురేష్ కుమార్, రమణాలు పేర్కొన్నారు. స్థానిక వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు.చైర్మన్ పిట్ట శివశంకర్ రెడ్డి, ఎంఈవోలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వశిష్ట పాఠశాలలో సైన్స్ డే కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి విద్యార్థినీలు ప్రదర్శించిన నమూనాలను ఎంఈఓ లు పరిశీలించారు. అనంతరం నమూనాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయురాలు మరియు ప్రధాన ఉపాధ్యాయులు శిరీష ఉపాధ్యాయులు పవన్ కుమార్,చంద్ర గౌరీ,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందించారు.వశిష్ట పాఠశాల ఉపాధ్యాయులు అమానుల్లా,రెడ్డి రమణ, లింగప్ప,నైమా,నలిని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత నైపుణ్యం పెంచేది సైన్స్ ఎగ్జిబిషన్- ఎంఈఓ గోపాల్ నాయక్




**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 28 (సీమవార్త):** విద్యార్థులలో సృజనాత్మకత నైపుణ్యం ఉండాలి అంటే సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ప్రాముఖ్యత చాటుకుంటాయని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివానగర్లో గల బ్రిలియంట్ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సైన్స్ యొక్క ప్రాధాన్యతను తెలుసుకునే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలను వీక్షించి, నమూనా వాటి పని చేసే విధానాన్ని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఒక విద్యార్థి సైన్స్ పట్ల నిత్యజీవితంలో విజ్ఞానాన్ని తెలుసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృతి కళాశాలలో నేషనల్ సైన్స్ డే



**పుట్టపర్తి ఫిబ్రవరి 28 సీమ వార్త:** పుట్టపర్తి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నేషనల్ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థులు కళాశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్ టెక్, బయో ఇ న్నో వేషన్ అనే టీంతో కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించారు .బి.టెక్ విద్యార్థులు వివిధ అంశాలపై వినూత్నమైన వర్క్ మోడల్, ను ప్రదర్శించారు. ముఖ్యంగా సోలార్ పవర్, మెటీరియల్స్ ఆధారంగా రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెంపొందించడమే కాకుండా, నిర్మాణంలో సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. కళాశాల యాజమాన్యం అధ్యాపకులు విద్యార్థుల సృజనాత్మకతను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు.

## పెద్దకోట్లపల్లి లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి

......ఎంపీడీవో దేశన గారి అంజినప్ప, టిడిపి నేతల చేతుల మీదుగా అందజేత.



**నల్లమోడ ఫిబ్రవరి 28 సీమ వార్త:** నల్లమాడ మండలం ఎంపీడీవో స్వగ్రామం పెద్దకొట్లపల్లి ఆంజనేయ స్వామికి పూల మాలలు వేసి కాయ కర్పూరముల సమర్పించి పూజలు చేసిన అనంత రం తన సొంత గ్రామం పెదకోట్లపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.సోమ్లా నాయక్. మైలే శంకర. డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు. మంజూ రెడ్డి. అరవింద్ బాబు. డీలర్ నరసింహులు. పి నారాయణస్వామి. హరి. మట్టి చెన్నప్ప. చింతల నరసింహులు. రామచంద్ర. పి అబ్బాస్ ఖాన్.కే లక్ష్మన్న. ఎం కేశవ. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి సభలో...
## పుట్టపర్తి మార్కెట్ యార్డ్ పై చర్చ.

.... చైర్మన్ పూల శివ ప్రసాద్ ను అభినందిస్తూ సన్మానం.



**పుట్టపర్తి ఫిబ్రవరి 28 సీమ వార్త.:** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సేవా ఉత్సవ్ సదస్సులో పాల్గొని, దేశంలోని నలుమూలల నుంచి వచ్చిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మాట్లాడి, వారు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పూల శివప్రసాద్ మాట్లాడుతూ ఎవరైన ఎఫ్ పి ఓ లు రైతులకు సేవలందించడానికి కృషి చెయ్యదలచుకున్న వారు మమ్మల్ని సంప్రదిస్తే వారికి మా పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలు సంస్థల ప్రతినిధులు పూల శివప్రసాద్ ని సత్కరించి మెమెంటోను బహుకరించారు.

## పండు ముసలల్లకు పండుగే పండుగ..!!



-మొదటిపేజీ తరువాయి

రావడం వల్ల కొంత అస్వస్థతకు గురయ్యారు. దీంతో చివరి నిమిషంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కాలేకపోయారు.దీంతో శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 20 మాసాల్లోనే పేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీకి రూ.57 వేల కోట్లకు పైగా డబ్బులు ఖర్చు చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల సామాజిక పెన్షన్ల కోసం 62 76,322 మందికి మొత్తం 2725.79 కోట్లు పెన్షన్ల కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తారీఖున ఇచ్చే వేతనాల తరహాలోనే ఆదివారం సెలవు అయినప్పటికీ ఒక్కరోజు ముందుగానే పేదలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను క్రమం తప్పకుండా అందిస్తోందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఏనాడైనా ఒక్కరోజు ముందుగా పెన్షన్లు ఇచ్చిన చరిత్ర ఉందా అని వైసీపీ నేతలను మాజీమంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని అభివర్ణించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ లోని పెద్ద కమ్మవారిపల్లి ,మున్సిపల్ కార్యాలయం ,కర్ణాటక నాగేపల్లి ,రాయలవారిపల్లి, ఎనుములవారిపల్లి, బ్రాహ్మణపల్లి ,బీడుపల్లి, బీడు పల్లి తండా, బడే నాయక్ తండా ,జగరాజుపల్లి గ్రామాల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేపట్టారు.

పెద్ద కమ్మవారిపల్లి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి టీడీపీ నేతలు ఘన స్వాగతం.

పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డికి పెద్ద కమ్మవారిపల్లి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇటీవల కుమార్తెకు వివాహం చేసిన గోవిందప్ప ఇంటికి వెళ్లి నూతన వధూవరులు నిఖిల్ వెడ్స్ తరుణ్ లను మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించారు. అలాగే మాదినేని రామ్మోహన్ ,ధరణి నివాసాలకు వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ కార్యాలయం ఎదుట డిజిటల్ ఆన్ లైన్ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి.పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మెప్మా వారి ఆధ్వర్యంలో రూ.3 లక్షల తో శ్రీసాయి యశోద స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజిటల్ ఆన్ లైన్ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు ఈ డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో డిజిటల్ సేవలు కొనసాగుతాయని వీటిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ కూటమి పార్టీల నాయకులు పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి టిడిపి నాయకులు గంగాధర్ నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ వెంకట రాముడు, టిడిపి యువ నాయకుడు సురేష్ , కౌన్సిలర్లు కోళ్ల రమణ, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి పార్టీల నాయకులు సురేష్ చౌదరి ,కృష్ణ ప్రసాద్,మురళి, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రాంత పల్లె లకు... సిమెంట్ రోడ్లతో శోభ.





.....పుట్టపర్తి శివలింగం నుంచి బడే నాయక్ తండా వరకు రూ.1కోటి 20 లక్షలతో సి సి రోడ్డు మంజూరు

**పుట్టపర్తి ఫిబ్రవరి 28 సీమ వార్త:** బీడుపల్లి ,బడే నాయక్ తండా గ్రామస్థుల కోరిక మేరకు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ నిధులతో రూ.1కోటి 20 లక్షల తో సీసీ రోడ్డు మంజూరైంది. పుట్టపర్తి నుంచి కొత్తచెరువు కు వెళ్ళే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో ఉన్న శివలింగం నుంచి బడే నాయక్ తండా వద్ద ఉన్న జాతీయ రహదారి వరకు రూ.1కోటి 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెనుక వైపు శివలింగం ప్రక్కన నుంచి బడే నాయక్ తండా జాతీయ రహదారి వరకు మంజూరైన లింకు రోడ్డు పనులు చేపట్టనున్నారు. ఈ రోడ్డు విస్తరణ పనులు త్వరలో నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు పొలాలు ఉన్న స్థానిక రైతులతో ప్రత్యేకంగా మాట్లాడి విస్తరణ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ విషయంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా ఒక అడుగు ముందుకు వేసి 65 సెంట్లు స్వంత భూమినీ ఈ రహదారికి వదిలేశారు. ఈ రోడ్డు పూర్తి అయితే ఈ చుట్టూ ప్రక్కల ఉన్న బీడు పల్లి, బడే నాయక్ తండా రైతు పొలాలకు వెళ్లేందుకు మరియు పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి,పుట్టపర్తికి జిల్లా కేంద్రానికి ,కొత్తచెరువు వెళ్లేందుకు ప్రజలకు ఈ రోడ్డు పూర్తి అయితే ఎంతో సౌకర్యం ఉంటుందని బీడుపల్లి , బడే నాయక్ తండా గ్రామస్తులు పేర్కొన్నారు.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు.






.....నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎంపీడీవో అంజనప్ప

**నల్లమాడ ఫిబ్రవరి 28 సీమ వార్త:** నల్లమాడ మండలంలోని 30 పడకల ఆసుపత్రిని నల్లమాడ ఎంపీడీవో దేశన గారి అంజనప్ప సందర్శించారు. నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రి నీ ఎంపీడీవో దేశన గారి అంజినప్ప , హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రినీ పరిశీలిస్తుండగా మెడికల్ ఆఫీసర్ బాబ్జాన్ వారి సిబ్బంది వెంటరాగా వారికి తగు సూచనలు ఇస్తూ అత్యవసర పరిస్థితిలో వైద్యులు అన్నివేళలా అందుబాటులో ఉండాలని అత్యవసరమైతే గాని పేషెంట్లను రెఫర్ చేయకూడదని మీకు ప్రభుత్వ నుంచి ఎటువంటి సహాయ సహకారం కావాలన్నా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని మీరు కూడా పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే అక్కడున్న రోగులను, అడ్మిషన్ లో ఉన్న రోగులను వైద్యులు ఎలా చూస్తున్నారని మందులు ఎలా ఇస్తున్నారని మిమ్మల్ని బాగా పలకరిస్తున్నారా మీకు ఆరోగ్యం కుదుటపడిందా తదితర వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ బాబ్జాన్ గారు, హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పి నారాయణస్వామి, అరవింద్ బాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలోనే కొత్త పింఛన్లు..
# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇస్తాం..!!







.....ఆత్మకూరు మండలంలో తాగునీరు, రోడ్ల సమస్యలు రానివ్వం

....పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

....ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ సాగిన కార్యక్రమం

....పరీక్షలు రాస్తున్న 10, ఇంటర్ పిల్లల్లో ఆత్మస్థైర్యం నింపాలని సూచన

**అనంతపురం ఫిబ్రవరి 28 సీమ వార్త.** కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వారికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శుభవార్త చెప్పారు. త్వరలోనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తామని ఆమె తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. ముందుగా కాలనీకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ వారి చేతుల్లో పింఛన్ డబ్బు పెడుతూ..కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల పంపిణీ చేయడం పై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సునీతకు ప్రజల నుంచి వినతులు కూడా వచ్చాయి. గతంలో పింఛన్లు తొలగించారని కొందరు, కొత్తగా పింఛన్లు కావాలని మరికొందరు, ఇంటి స్థలాలు, డ్రైనేజీ సమస్యలు వంటివి ఎమ్మెల్యే సునీత దృష్టికి వచ్చాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో పింఛన్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసే పరిస్థితి ఉండేదన్నారు. కానీ ఇప్పుడు 1వ తేది ఆదివారం వస్తే.. ఒక రోజు ముందే ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ అవి రద్దు చేసి.. ఎమ్మెల్యేలంతా పింఛన్ల పంపిణీలో పాల్గొనాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఇది ప్రభుత్వానికి ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎస్సీ కాలనీ నుంచి స్మశాన వాటికకు వెళ్లే దారి సమస్యను పరిష్కరించి రోడ్డు వేయమని అడిగారని దీనిని మంజూరు చేస్తామన్నారు. కాల పరిమితి ముగిసి పాడైపోయిన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును తొలగించారని.. దాని స్థానంలో నూతన ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ మంజూరు చేయడంతో పాటు నూతన పైప్ లైన్ నిర్మాణానికి కూడా 30 లక్షల నిధులను కేటాయించినట్టు తెలిపారు. నియోజకవర్గంలో తాగునీరు, రోడ్ల సమస్యల మీద పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ని కలిశామని.. ఆయన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. త్వరలోనే ఆత్మకూరు మండలంలో ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేసి.. తాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రి భవనం వినియోగం, తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం, రైతులకు ట్రాక్టర్లు, పశువుల ఆసుపత్రిలో సిబ్బంది నియామకం, సౌకర్యాల కల్పన వంటి వాటిపై సంబంధిత మంత్రులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. త్వరలోనే వీటిని పరిష్కరిస్తామన్నారు. ఈ 20నెలల్లోనే ఆత్మకూరు మండలంలో 15కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మించామని.. ఇంకా విజ్ఞప్తులు వస్తున్నాయని.. ప్రధాన్యత వారిగా వాటికి కూడా నిధులు తెస్తామన్నారు. ప్రస్తుతం పది, ఇంటర్ పరీక్షలు జరుగుతున్న సమయమని... పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ధైర్యం చెప్పాలని సూచించారు. ఎవరూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా వారిని ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# సైబర్ నేరగాళ్ల పనిపడుతున్న పోలీసులు

**హైదరాబాద్ :** మొన్న ఆపరేషన్ ఆక్టోపస్.. ఇప్పుడు ఆపరేషన్ క్రాక్డౌన్ పేరుతో సైబర్ నేరస్థుల పని పడుతున్నారు తెలంగాణ పోలీసులు. ఇటీవల 16 రాష్ట్రాల్లో భారీ ఆపరేషన్ చేపట్టిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్.. ఇప్పుడు సొంత స్టేట్పై గుర్తిపెట్టింది. మ్యూల్ అకౌంట్స్పై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్ కంటిన్యూ అవుతోంది. ఇటీవల దేశవ్యాప్తంగా ప్యాన్ ఇండియా ఆపరేషన్ నిర్వహించింది తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీస్ వింగ్. ఏకకాలంలో 16 రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి.. అతిపెద్ద సైబర్ క్రైమ్ ముఠాను పట్టుకున్నారు. ఆక్టోపస్ పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్లో వందమందికి పైగా సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు.ఆక్టోపస్ పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్లో హైదరాబాద్ కేంద్రంగా మ్యూల్ అకౌంట్స్ బండారం బయటపడింది. నకిలీ వ్యాపార సంస్థల పేర్లతో మ్యూల్ బ్యాంక్ ఖాతాలు తెరిచి సైబర్ మోసాలకు పాల్పడుతున్న వారి గుట్టురట్టైంది. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల్లో జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్కు చెందిన బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్ కూడా ఉన్నారు. వారితో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. విచారణలో అసలు సంచలన విషయాలు వెల్లడయ్యాయన్నారు. హైదరాబాద్ పాతబస్తీ పహాడీ షరీఫ్కు చెందిన జవ్వాద్ ఖాద్రీ రిఫాయి, మహమ్మద్ నౌషాద్ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సైబర్ నేరగాళ్లకు బ్యాంక్ ఖాతాలను సమకూర్చేందుకు పథకం పన్నారు. ఇందులో భాగంగా ఒక షట్టర్ను అద్దెకు తీసుకుని, 'స్టార్ అగ్రో ఇండస్ట్రీస్' పేరుతో నకిలీ అద్దె ఒప్పందాలు, తప్పుడు వ్యాపార పత్రాలను



సృష్టించారు. ఈ నకిలీ పత్రాల ఆధారంగా జూబ్లీహిల్స్ మర్కంటైల్ కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేల్స్ మేనేజర్ పాముల ప్రణవరాజ్, బ్రాంచ్ మేనేజర్ శంకర్ రాథీ సహకారంతో కరెంట్ ఖాతా ప్రారంభించారు. ఖాతా తెరిచిన వెంటనే నకిలీ కంపెనీకి ఏటీఎం కార్డు, చెక్ బుక్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలతో పాటు సిమ్ కార్డును కూడా సైబర్ మోసగాళ్లకు అప్పగించారు. దీంతో పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడ్డట్లు డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 2025లో ఈ ఖాతా ద్వారా సుమారు రూ. 6.67 లక్షల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. నిందితులు పరారీలో ఉండగా, ఫిబ్రవరి 26, 2026న పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు.సైబర్ క్రైమ్స్ పోలీసు విచారణలో.. సదరు బ్యాంకు శాఖలోనే దాదాపు 30కి పైగా మ్యూల్ ఖాతాలు తెరిచినట్లు నిందితులు అంగీకరించారు. ఈ ముఠా వెనుక ఉన్న ఇతర సభ్యులను, బాధితుల వివరాల కోసం దర్యాప్తు చేస్తామని డీసీపీ చెప్పారు. డబ్బు కోసం బ్యాంక్ ఖాతాలు, కేవైసీ పత్రాలను ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. బ్యాంకు సిబ్బంది నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు

# కేరళ కోసమే ఖమ్మం కూల్చివేతలు..

**హైదరాబాద్ :** వెయ్యి కోట్ల వేటకు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను సమిధలుగా మార్చుతున్నదా? కేరళ ఎన్నికలకు మూటల సర్దుబాటు కోసమే ఖమ్మంలో బుల్డోజర్లు కదంతొక్కాయా? ఇద్దరు మంత్రులు గీసిన స్కెచ్కు ముఖ్యనేత మద్దతు ఇచ్చారని, ఫలితంగానే వెలుగుమట్లలోని పేదల ఇండ్లు నేలమట్టమై, వారి జీవితాల్లో చీకట్లు అలుముకున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఖమ్మం పట్టణంలోనే అత్యంత విలువైనవిగా మారిన భూదాన్ భూములపై ఓ మంత్రి కుటుంబానికి చెందిన కన్స్ట్రక్షన్ కంపెనీ కన్నుపడిందని, మరో మంత్రికి చెందిన భూములు కూడా బినామీల పేరుతో సమీపంలోనే ఉన్నట్టు చెప్పుకొంటున్నారు. దీంతో పేదలను తరలిస్తే రూ.35 కోట్లు సర్దుతానని ఒక మంత్రి, ఖాళీచేసిన భూమిని తాను సూచించిన కన్స్ట్రక్షన్ కంపెనీకి అప్పగిస్తామని హామీ ఇస్తే తక్షణమే రూ.100 కోట్లు సర్దుతానని మరో మంత్రి ముఖ్యనేతకు ఆఫర్ ఇచ్చినట్టు చర్చ జరుగుతున్నది. మొత్తంగా రూ.135 కోట్ల ఎరకు పడిపోయిన ముఖ్యనేత రాత్రికి రాత్రే పేదల ఇండ్లపైకి బుల్డోజర్లను పంపినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**ఇద్దరు మంత్రులు గీసిన స్కెచ్**

ఖమ్మం కొత్త కలెక్టరేట్ కట్టడం, నాగ్పూర్-అమరావతి గ్రీన్ఫీల్డ్ హైవే నిర్మాణంతో రఘునాథపాలెం మండలం వెలుగుమట్ల గ్రామ శివారులోని 147, 148, 149 సర్వే నంబర్లలో ఉన్న 60 ఎకరాల భూ మి ధరకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎకరం రూ.8 కోట్లు పలుకుతుందని అంచనా. ఆ ప్రాంతంలో కలెక్టరేట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంచేసిన సమయంలోనే ఒక మంత్రి తనతోపాటు తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో వెలుగుమట్లలో భూములు కొనుగోలు చేయించినట్టు తెలుస్తున్నది. ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారని, అందుకే కలెక్టరేట్ ఎక్కడ కట్టబోతున్నారో ఆయనకు ముందుగానే తెలిసి, పెట్టుబడులు పెట్టించారని అంటున్నారు. దీంతో భూదాన్ భూములకు ఆనుకొని ఇరువైపులా సదరు మంత్రికి, ఆయన అనుచరులకు కలిపి 46 ఎకరాల భూమి ఉన్నట్టు చర్చ జరుగుతున్నది. భూదాన్ భూముల్లో పేదల ఇండ్లు, గుడిసెలు ఉండటంతో ఆయన భూములకు ఆశించిన ధర రావడం లేదని ఆందోళన చెందినట్టు తెలిసింది. మరోవైపు 60 ఎకరాల భూదాన్ భూములపై మరో మంత్రి కుటుంబానికి చెందిన కన్స్ట్రక్షన్ కంపెనీకి కన్నుపడ్డట్టు తెలిసింది. ఆ భూమిలో విల్లాలు కట్టి అమ్మితే రూపాయి పెట్టుబడికి రూ.100 లాభం వస్తుందని అంచనా వేసుకుంటున్నట్టు తెలిసింది. దీంతో ప్రభుత్వ భూమిలో ఉన్న గుడిసెలను తొలగించాలని మంత్రులు అనేకసార్లు ముఖ్యనేత దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. నిరుపేదలను ఖాళీ చేయించాలంటూ ఒక మంత్రి అనుచరులు కోర్టుల్లో కేసులు కూడా వేశారని చెప్తున్నారు.

**ముందుగా రాయబారాలు**

వాస్తవానికి వెలుగుమట్లలో నిరుపేదలు 15 ఏండ్ల నుంచి గుడిసెలు వేసుకొని, శక్తిమేర ఇండ్లు కట్టుకొని నివసిస్తున్నారు. అలాంటి వారిని వెళ్లగొట్టడం అంత సులువు కాదని



మంత్రులు తొలుత గ్రహించినట్టు తెలిసింది. బలప్రయోగం కంటే మంచితనంతోనే ఖాళీ చేయించాలని ప్రణాళికలు వేసినట్టు సమాచారం. ముందుగా వారి అనుచరులను పంపి గుడిసెలు ఖాళీ చేసిన వారికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు, రూ.5 లక్షల ఆర్థిక సహకారం అందిస్తామని, ప్రభుత్వంతో చర్చించి మరికొంత సాయం ఇప్పిస్తామని బేరసారాలు నడిపినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అయితే 15 ఏండ్లుగా అక్కడే నివాసం ఉంటున్న కాలనీవాసులు తాము ఖాళీ చేయబోమంటూ తేల్చిచెప్పినట్టు సమాచారం.

**ఒక్క దెబ్బకు రూ.135 కోట్లు**

ఇటీవల కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు ముఖ్యనేతతోపాటు ఇతర నేతలను ఢిల్లీకి పిలిచి కేరళ ఎన్నికలకు మూటలు సర్దే బాధ్యతను అప్పగించినట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అందరికీ కలిపి రూ.1,000 కోట్ల భారం మోపారని, ఇందులో ఒక్కో మంత్రికి రూ.35 కోట్లు టార్గెట్ పెట్టారని కాంగ్రెస్ పార్టీలోనే చర్చ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో ముఖ్యనేత ఇటీవల హైదరాబాద్లో సమావేశమై నిధుల సేకరణపై సహచర నేతలతో చర్చించినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఒక మంత్రి కల్పించుకొని తన వద్ద నగదు లేదని, భూములు ఉన్నా వాటికి విలువ లేదని నిట్టూర్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. భూదాన్ భూముల నుంచి గుడిసెలు తొలగిస్తే తన భూమికి ధర పలుకుతుందని, అలా చేస్తే రూ.35 కోట్లు సర్దడానికి తనకు అభ్యంతరం లేదని చెప్పినట్టు సమాచారం. ఇదే సమయంలో మరో మంత్రి స్పందిస్తూ.. భూదాన్ భూములను ఖాళీ చేయిస్తే 60 ఎకరాలు ఆధీనంలోకి వస్తాయని, దానిని తన కుటుంబానికి చెందిన ప్రైవేట్ కన్స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించాలని, సరే అంటే తక్షణమే రూ.100 కోట్లు సర్దుబాటు చేస్తానని ఆఫర్ ఇచ్చినట్టు తెలిసింది. ఇద్దరు మంత్రులు కలిపి రూ.135 కోట్లు ఇస్తామని చెప్పడంతో ముఖ్యనేత మరో ఆలోచన లేకుండా వారి ప్లాన్కు సరే అన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫలితంగానే రాత్రికి రాత్రే పేదల ఇండ్లపైకి బుల్డోజర్లు పంపినట్టు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

**1,000 కోట్ల కోసమే రేవంత్ అరాచకం**

గాంధీ కుటుంబానికి 1,000 కోట్ల రూపాయలు పంపుతానని ప్రామిస్ చేసిన సీఎం రేవంత్రెడ్డి..అందుకోసం అరాచకపర్వానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఇండ్లను కూల్చి, భూ ములు అమ్మకానికి పెట్టి నగదు సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇండ్లు కూల్చివేయడంతో శిథిలమై గాజాను తలపిస్తున్న డ్రోన్ చిత్రాన్ని శుక్రవారం ఎక్స్లో పోస్టు చేసి కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గాలను కండ్లకు కట్టారు. పేదల ఇండ్లు నేలమట్టం చేస్తున్న సీఎం రేవంత్రెడ్డి..హైదరాబాద్లో రెండో ప్యాలెస్ కట్టుకుంటున్నారని దుయ్యబట్టారు. ఓవైపు బడుగుజీవుల నివాసాలను పెకిలించి వేస్తూ.. మరో వైపు తన కోట గోడలకు తొమ్మిది కోట్లు ఖర్చుచేస్తున్నారని మండిపడ్డారు. 'ఆయన బాటలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మూడో ఇల్లు కట్టుకుంటున్నడు.. మరో కీలక మంత్రి పొంగులేటి పదో కంపెనీ పెట్టి కోట్లకొద్దీ కమీషన్లు దండుకుం టున్నడు..ఇది ప్రభుత్వం కాదు..ఫక్తు రియల్ ఎస్టేట్ కంపెనీ..వీళ్లు పక్కా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు' అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఎం, మంత్రులు విలాసవంతమైన జీవితాలు గడుపుతూ పేదల బతుకులను రోడ్డుపాలు చేస్తున్నారని మండిపడ్డారు.

# కోరుట్లలో అగ్ని ప్రమాదంలో ఇళ్లు దగ్ధం.. రూ.ఆరు లక్షల ఆస్తి నష్టం

**కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని హాజీపురా కాలనీకి చెందిన రజియోద్దీన్ అనే వ్యక్తి ఇంటిలో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో సుమారు రూ.ఆరు లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది. బాధిత కుటుంబసభ్యులు, మెట్పల్లి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కృష్ణకాంత్ కథనం ప్రకారం.. కోరుట్ల పట్టణంలోని హాజీపురా కాలనీకి చెందిన రజియోద్దీన్ ఇంటిలో ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన కుటుంబసభ్యులు ఇంటి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలు ఉదృతంగా వ్యాప్తించి కిచెన్, బెడ్ రూమ్ లోని బట్టలు, మంచాలు, కిటీకీలు, దర్వాజలు, ఫ్రిజ్లు, ఏసీలు, ఇతర విలువైన సామగ్రి కాలిబూడిదయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసేలోపు ఇంటిలోని సామగ్రి కాలిపోయినట్లు రజియోద్దీన్ వాపోయాడు. సుమారు రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం కలిగిందని తెలిపాడు. మెట్పల్లి అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు, ఆస్తి అంచనా వివరాలను నమోదు చేసుకున్నట్లు ఫైర్ ఆఫీసర్ కృష్ణహరి తెలిపారు.



## ఫ్రీ పవర్...ఏప్రిల్ ఫూలేనా..??

-మొదటిపేజీ తరువాయి

40 ఏళ్ళక్రితం కేవలం తోగట,.దేవాంగ, పద్మశాలి.,కుర్నిశాలి కులాలకు పరిమితమైన చేనేత పనిలో ఇతరకులాల వారు కూడా చేరారు..రాను రాను నేత పరిశ్రమలో పెట్టుబడి దారుల దోపిడీ బాగా పెరిగింది.కార్మికులు రాత్రింబవళ్ళు శ్రమించి ఒళ్ళు హూనం చేసుకుని నామమాత్రపు కూలీతో జీవితాలు గడుపుతుండగా పెట్టుబడి దారులు కోట్లకు పడగలెత్తారు. శ్రమకు తగ్గ ఫలితం లేక. అనారోగ్యం పాలై...కుటుంబ పోషణ భారంగా మారి ఏటా పదుల సంఖ్యలో కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. శుక్రవారం సైతం సత్యసాయి జిల్లా సోమనేపల్లిలో ఒక చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నారు. ఇదిలా ఉండగా పట్టు ధర కిలో రూ.7 వేలకు చేరుకుంది. ఈ క్రమంలో ముడి సరుకు ధరను చూస్తే తయారైన చీర ధర అమ్మినా అంత ధర గిట్టుబాటు కాలేదు.అంతేగాక ఎన్నో ఏళ్లుగా పాలకులు ఎవ్వరు మారినా పట్టుపై కేంద్రం జీఎస్టీ ఎత్తివేయడం లేదు.చేనేత కార్మికుల సంఘం ప్రతినిధులు కేంద్రం దృష్టికి ఈ సమస్య తెచ్చినా ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు చేసినా కేంద్ర పెద్ద లకు కనీస స్పందన లేదు. 2024 రాష్ట సాధారణ ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఎన్నికల హామీలో భాగంగా చేనేత లకు ఆర్థిక భారం తగ్గించేందుకు, వాళ్ళ జీవితాలలో వెలుగులు నింపేందుకు ఉచిత విద్యుత్ అందచేస్తామని ప్రకటించారు.అధికారంలోకి వచ్చి సుమారు రెండేళ్లు పూర్తి కావస్తున్నా ఈ హామీకి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం పట్ల నేత కార్మికులు ఆందోళన చెందుతున్నారు..కాగా వచ్చే ఏప్రిల్ 1 న ఈ హామీకి సంబంధించి ప్రభుత్వం ఓ స్పష్టమైన ప్రకటన చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.కాగా నిజంగా ఈ హామీ ఏప్రిల్ 1 న నెరవేరుతుందా..నేతన్నలు ఏప్రిల్ ఫూల్ కానున్నారా అనే ప్రశ్న విశ్లేషకుల నుండి వినవస్తోంది.ఇటీవల ముఖ్యమంత్రి ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళగిరిలో చేనేత సంఘాలు ఏకమై చేనేత గర్జన పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సంగతి విదితమే. మరో సారి ఈ నెలలోనే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమైనారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి చేనేతకు ఇచ్చిన హామీలు నెరవర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని బాధిత నేత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీసీల ద్రోహి జగన్..!!

-మొదటిపేజీ తరువాయి

ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుందని ఆరోపించారు. బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించకపోవడం, ఉపాధి అవకాశాలు తగ్గించడం, పథకాలు నిలిపివేయడం వంటి చర్యల వల్ల బీసీ వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు.కూటమి ప్రభుత్వం బీసీల సాధికారతకు కట్టుబడి ఉందని, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. బీసీల సంక్షేమం కోసం పారదర్శక విధానాలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న మరమ్మతులు కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. బీసీ విద్యార్థుల కోసం త్వరలో మరో 10 గురుకులాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు..

**రూ.40 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

గత ఎన్నికల్లో పరిగి మండల ప్రజలు కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీ ఇచ్చారని గుర్తుచేస్తూ, త్వరలోనే రూ.40 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని మంత్రి తెలిపారు.మధుగిరి నుంచి చెర్లోపల్లి వరకు -- రూ.82 లక్షలు, మధుగిరి నుంచి మోదా పంచాయతీ వరకు -- రూ.56 లక్షలు,కేపీ రోడ్డు నుంచి కాలువపల్లి వరకు -- రూ.42 లక్షలు,పరిగి నుంచి హిందూపూర్ రోడ్ (వయా స్టేట్ బోర్డర్) వరకు -- రూ.4.11 కోట్లు,ఊటుకూరు నుండి ఫైడేటి (వయాఎర్రగుంట, తిరుమల దేవరపల్లి) -- రూ.2.10 కోట్లు,పరిగి నుంచి శిరేకొలం రోడ్ వరకు రూ.3 కోట్లు హిందూపురం రోడ్ , ఊటుకూరు) వరకు -- రూ.3.84 కోట్లు, ఆనందపురం నుంచి సంగమేశ్వరం వరకు 3.2 కోట్లు,పరిగి నుంచి శ్రీరంగరాజు పల్లి 3.20 కోట్లు ఈ అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని మంత్రి వెల్లడించారు.

**అభివృద్ధిపై వైసీపీ నాయకులకు మంత్రి సవాల్ .**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లో జరిగిన అభివృద్ధిని, గత ఐదేళ్ల వైసీపీ పాలనతో పోల్చి రాష్ట్రవ్యాప్తంగా చర్చకు సిద్ధమని మంత్రి సవిత సవాల్ విసిరారు. దమ్ముంటే పెనుకొండలో అంబేద్కర్ సర్కిల్ వద్ద బహిరంగ చర్చకు రావాలని వైసీపీ నాయకులకుపిలుపునిచ్చారు.నియోజకవర్గానికి వలస పక్షుల్లా వచ్చి అధికారం దక్కిన తరువాత అభివృద్ధి చేయకుండా దోచుకోవడమే లక్ష్యంగా పనిచేశారని మంత్రి తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, జిల్లా బీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**సిద్దిపేట :** జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులతో పలు అంశాల గురించి పశువుల డాక్టర్ల తో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారుఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు.కేంద్ర ప్రభుత్వం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మాంసం ఉత్పత్తి పెంచడమే కాకుండా తద్వారా ఉపాధి కోసం ఎదురుచూసే వారికి ఆదాయం పెంపొందించేందుకు రైతులకు గుర్తించాలని తెలిపారు. జిల్లాలో పశు సంపద ను ప్రతి రైతును కలిసి పశువులకు ఎన్ డి ఎల్ ఎం యాప్ లో ఆధార్ సీడింగ్ ప్రక్రియ రోజు వారిగా ఒక పూర్తి చెయ్యాలని తెలిపారు. 8వ విడత ఎఫ్ఎండి వాక్సినేషన్ మార్చి 2026 లో పూర్తి చెయ్యాలని తెలిపారు.పశు ఔషద విక్రయ కేంద్రాల ఏర్పాటు, పిఎఫ్ఎంఎస్ ఎఫ్ఎండి వ్యాక్సినేషన్ రెమ్యూనరేషన్ పబ్లిసిటీ ఫేషియల్ రికగ్నేషన్ అటెండెన్స్, ఇంటిగ్రేటెడ్ శాంపిల్ సర్వీస్ స్కీం, నేషనల్ ఆర్టిఫిషియల్ ఇన్ సేమినేషన్ ప్రోగ్రాం మరియు సెక్స్ స్టోరేజ్ సిమెంట్ ప్రోగ్రామ్స్ లను సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు.పశు వైద్యశాలలో డాక్టర్లు రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని పశువులకు మంచి వైద్యం, వ్యాక్సిన్లు వెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్వామిజి అనుమతితోనే ఆశ్రమం తరలింపు ఎంపి చామాల

**గాంధీ భవన్ :** హరీష్ రావుకు,బీజేపీ చీప్ రామచందర్ రావుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో 150 కోట్ల విలువైన కోకాపెట్ భూములు కేవలం ఒక్క రూపాయికే శారదా పీఠానికి భములు ఇచ్చారు. ప్రాధాన్యత కూడిన ప్రాంతాల్లో నచ్చిన వారికోసం భూములను పేలాల లాగ నాయకులు పంచారు. శారదా పీఠం భూమిని వాళ్ళ అనుమతి తో శంషాబాద్ తరలిస్తున్నారు. శారద పీఠం ఉన్న ఏరియాలో మంజీరా నీళ్ల తో ప్రజలకు మంచినీళు అందించడానికి వాటర్ వర్క్స్ జరుగుతున్నవి. కోర్ అర్బన్ ఏరియాలో మెట్రో, మూసిని అభివృద్ధి చేయడం ప్రజల కోసమే అని అన్నారు. ఎక్కడ అభివృద్ధి జరగొద్దని హరీష్ రావు కేటిఆర్ లు అడ్డు పడుతున్నారు. బావ, బామ్మర్ది హరీష్ రావు, కేటిఆర్ పొజిషన్ ఏందో తెలియదు. మేము అపొజిషన్ అంటున్నారు. మా ప్రభుత్వానికి కూడా భక్తి ,శ్రద్ధలు ఉన్నాయి. వేములవాడ, సమ్మక్క సారక్క దేవాలయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. రాష్ట్రంలో మంచి జరిగితే మళ్ళీ కాంగ్రెస్ కు పట్టం కడతారని హరీష్ రావు, కేటిఆర్ విష బీజాలు వేస్తున్నారని అన్నారు. మీలాగ కమిషన్ల కోసం కాళేశ్వరం కట్టలేదు. గుజరాత్ లో మోడీ సబర్మతి ని అభివృద్ధి చేసినట్లు తెలంగాణ